
BHARATH SAMACHAR DIGITAL

20, నవంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

# వెలుగని వీధిలైట్.. స్పందించని గ్రామపంచాయతీ సెక్రటరీ



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి మండలం కులబ్ గూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సాయి వెంకటేశ్వర ఎంక్లేవ్ లో వీధిలైటు విద్యుత్తు తీగ ఊడిపోయి ఉంది. దీంతో వీధిలైటు వెలగడం లేదు. ఈ విషయంపై స్థానిక గ్రామపంచాయతీ సెక్రటరీ శారదకు కాలనీవాసులు తెలియజేశారు. అయినప్పటికీ స్పందన లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మరోవైపు లైట్ వెలగకపోవడంతో చీకటి అల్లుకుంటుందని స్థానికులు తెలిపారు.

© 2025 Bharath Samachar